వరంగల్ ఎంపి బరిలో బాబుమోహన్? 2 లో



నేటి దినపత్రిక
# సూర్య
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం | 5 | మార్చి | 2024 | పేజీలు : 10






# కండువా మార్చేద్దామా

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 04, మేజర్ న్యూస్...

రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ప్రతి పక్ష పార్టీలో ముఖ్యంగా బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న నేతలు, ప్రజా ప్రతినిధులు అధికార పార్టీలో చేరేందుకు సై అంటున్నారు. ఎంపి ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ డోర్లు తెరవడంతో వలసలు కాంగ్రెస్‌లోకి జోరుగా సాగుతున్నాయి. పరకాల మున్సిపల్ చైర్పర్సన్ తో పాటు ఏడుగురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఏడుగురు కార్పొరేటర్లు మిగతా 2లో..

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

కాంగ్రెస్‌లో చేరిన పరకాల మున్సిపల్ చైర్పర్సన్‌తో పాటు ఏడుగురు కౌన్సిలర్లు

హస్తం ఖాతాలోకి వర్ధన్నపేట మున్సిపల్ చైర్పర్సన్


హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి

పార్టీ వీడిని వారు మెల్లిగా సొంత గూటికి

ఎంపి ఎన్నికల నేపథ్యంలో డోర్లు తెరిచిన కాంగ్రెస్, బిజేపి

---

అదుపు తప్పి పక్కకు దూసుకెళ్లిన
## ప్రైవేటు పాఠశాల బస్సు
విద్యార్థులకు తప్పిన ప్రమాదం



2 లో

ప్రజావాణి ఫిర్యాదులపై
## నిర్లక్ష్యం వహించరాదు
జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



2 లో

మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్‌పై నెగ్గిన
# అవిశ్వాసం
అవిశ్వాస తీర్మానం ఉత్కంఠతో ముగిసింది




మహబూబాబాద్ టౌన్ ,మార్చి04, మేజర్ న్యూస్ (సూర్య): గత కొన్ని రోజుల నుండి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పదవిపైనెలకొన్న ఉత్కంఠ సోమవారంతో తెరపడింది మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ పై విశ్వాసం లేదంటూ కొన్ని రోజుల క్రితం కొంతమంది కౌన్సిలర్ లు అవిశ్వాస పరీక్షకు తెరతీయగా అవిశ్వాస పరీక్ష ను సోమవారం నాడు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ మిగతా 2లో..




## 10:20 దాటిన బడి తాళం తియ్యని పంతులమ్మ

7 లో

నేను మహిళా ఉపాధ్యాయురాలుని నాకు సమయంతో పని ఏంటి

మీరు ప్రశ్నిస్తే మా హస్త్రాలు మాకు ఉన్నాయి అంటూ సాకులు చెప్తున్నా ఉపాధ్యాయురాలు

## మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్‌పై నెగ్గిన

# అవిశ్వాసం



మొదటి పేజీ తరువాయి..

సింగ్ ఆదేశాల మేరకు ఆర్డీఓ అలివేలు అధ్యక్షతన అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా 29 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానంకు అనుకూలంగా ఓట్లు వేయడం ద్వారా అవిశ్వాస తీర్మానంనెగ్గింది. కౌన్సిలర్ పరిద్ మినహా మిగిలిన వారు ఎవ్వరూ కూడా వ్యతిరేక ఓటు వేయక పోవడంతో పోలైన 33 ఓట్లలో 29 తీర్మానంకు అనుకూలం గా 1 వ్యతిరేకంగా సీపిఐ నుండి 2 ఓట్లు తటస్థంగా ఉండగా ఒక ఓటు చెల్లు బాటు కాలేదు. దీనితో వైస్ చైర్మన్ ఫరీద్ పదవికి కాలం చెల్లినట్లైంది. అనంతరం నోటిఫికేషన్ వచ్చాక వైస్ చైర్మన్ ఎంపిక జరుగుతుందని అధికారులు తెలిపారు.

# వరంగల్ ఎంపి బరిలో బాబు మోహన్ ?

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 04, మేజర్ న్యూస్ : వరంగల్ ఎంపి స్థానం నుండి సి నీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ బరిలో నిలి చేందుకు సిద్ధమవుతున్నారు. బాబు మోహన్ ఇటీవల బిజేపికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ రాష్ట్ర బిజేపి నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. వరంగల్ ఎంపిగా పోటీ చేస్తాననిఅప్పట్లో వెల్లడించారు. సోమ వారం కేఏ పాల్ సమక్షంలో ప్రజాశాంతి పార్టీ కండువా కప్పుకు న్నారు. కేఏపాల్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన వరంగల్ ఎంపి స్థానం నుండి పోటీ చేయడానికి అసక్తి చూపుతున్నారు.

### అదుపు తప్పి పక్కకు దూసుకెళ్లిన

## ప్రైవేటు పాఠశాల బస్సు

### విద్యార్థులకు తప్పిన ప్రమాదం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): స్టీరింగ్ రాడ్ విరగడంతో ప్రైవేటు పాఠశాల బస్సు అదుపు తప్పి పక్కకు దూసుకు వెళ్లిన సంఘట న మండలంలోని జల్లి గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలోని సెయింట్ థెరిస్సా పాఠశాలకు చెందిన బస్సు డ్రైవర్ కిరణ్ 57 మంది విద్యార్థులను ఎక్కించుకొని జల్లి గ్రామానికి వస్తున్నాడు. జల్లి గ్రామం వద్దకు రాగానే బస్సు స్టీరింగ్ రాడ్ విరిగి పక్కకు దూసుకుపోయింది. బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. విషయాన్ని తెలుసుకున్న చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అలాగే పూర్తిస్థాయిలో విచారిస్తున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# కండువా మార్చేద్దామా

మొదటి పేజీ తరువాయి..

ఇప్పటికే గులాబి పార్టీకి గుడ్‌బై చెప్పి హస్తం గూటికి చేరుకున్నారు. ఇప్పుడు మేయర్ గుండు సుధారాణి మరో 15 మంది కార్పొరేటర్లు , డివిజన్ అధ్యక్షులు సైతం కాంగ్రెస్ కండువాలు కప్పు కోనున్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా కొనసాగు తున్న వారు మరో సారి ఎన్నికల బరిలో నిలిచి గెలవాలన్న ఆరాటంలో కండువా మార్చుకు నేందుకు రెడీ అవు తున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్లు, ఎంపిటిసి, జడ్పిటీసీ , మాజీ సర్పంచ్‌లు పలువురు కాంగ్రెస్ వైపు తొంగి చూస్తున్నారు. ఉమ్మ డి జిల్లా స్టేషన్ ఘన్పూర్, జనగామ నుండి బీఆర్ఎస్ పార్టీ మీద పోటీ చేసిన కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు మాత్రమే మొన్నటి ఎన్నికల్లో విజయం సాధించారు. మిగితా చోట్ల బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందింది. దీంతో బీఆర్ ఎస్‌కు చెందిన కొందరు నాయకులు, సొంత అవసరాల కోసం కాంగ్రెస్‌లో చేరుతుండగా మరి కొందరు చేరాలని ఉబలాట పడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎవరు వచ్చినా చేర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ డోర్లు తెరిచింది.

దీంతో పలువురు నేతలు, ప్రజా ప్రతినిధులు హస్తం గూటికి చేరడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కాంగ్రెస్‌ను వీడి బీఆర్ ఎస్ లో చేరిన పాత వారంతా తిరిగి సొంత గూటికి చేరుతున్నారు. ఇదే సమయంలో గులాబీ పార్టీలో చాలా కాలంగా కొనసాగి పదవులు అనుభవిం చిన వారు సైతం పార్టీ మారేందుకు సిద్ధమైన్నారు.

### కొనసాగుతున్న వలసలు...

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది . పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణతో పాటు మరో ఏడుగురు కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. వర్ధన్నపేట మున్సిపల్ చైర్పర్సన్ అరుణ తన వర్గం కౌన్సిలర్లు, స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో ని ఏడుగురు కార్పొరేటర్లు ఇప్పటికే గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం గూటికి చేరగా , ఇప్పుడు మేయర్ గుండు సుధారాణి, మరో 15 మంది కార్పొరేటర్లు , డివిజన్ అధ్యక్షులు సైతం కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. మేయర్‌తో పాటు కార్పొరేటర్లు , నాయ కులు, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరేందుకు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారు. మేయర్ గుండు సుధారాణి జిల్లా ఇంచార్జ్ మంత్రి పొం గులేటి తో కలిసి హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

### భరోసా ఇచ్చే వారు లేక....

పార్టీ మారేందుకు రెడీ అవుతున్నా నేతలను వారిని నిలువరించి భరోసా ఇచ్చే వారు లేని పరిస్థితుల్లో పార్టీ వీడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పార్ల మెంటు నియోజకవర్గ స్థాయిలో గులాబీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమిని గుణపాఠం గా తీసుకుని పార్ల మెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పార్టీ ముఖ్య నేతలు పేర్కొ న్నారు. అయిన ప్పటికి కొందరు ప్రజాప్రతినిధులు, నేతలు భరోసా లేకపో వడం పార్టీని వీడుతున్నట్లు ఆ పార్టీ నేతలే పేర్కొంటున్నారు. కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన వారు సొంత గూటికి వెళ్తుంటే బీఆర్ఎస్ నుంచి గెలిచిన వారు కూడా పార్టీ వీడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ లోని ముఖ్య నేతలు బీఆర్ఎస్ వీడడం ఖాయ మనే వ్యాఖ్యలు ఆ పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు కూడా ఎన్నికల సమయంలో ఎక్కువ మందిని చేర్చుకుని ప్రత్యర్థులను డిఫెన్స్ లో పడేవేయాలని భా విస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికైనా గులాబీ నేతలు వలసలను నివారిం చడం పై అధిష్టానం దృష్టి సారించాలని , పార్టీ కేడర్ కు భరోసా ఇవ్వా లని ఆ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు కోరుతున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు



### జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, మార్చి 04, మేజర్ న్యూస్: ప్రజావాణిలో వచ్చే ఫిర్యా దులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 112 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా నోటీసులు జారీ చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బాంజిపేట గ్రామం, రఘునాథపల్లి మండలానికి చెందిన బిట్ల నరేష్ భూమికి సంబంధించి తమ ఆస్తిని అమ్మినట్టు ఎటువంటి ఆధారం లేకపోవడంతో సాధా బైనామా రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.కన్నెబోయిన గూడెం గ్రామం, నర్మేట మండలానికి చెందిన జయరాజు తన భూమిని అక్రమంగా తన అన్న పేరు మీదకు రాయించుకున్నాడని, చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని జనగామ ఆర్డీఓకు దరఖాస్తు చేసియున్నారు. పసరమడ్ల గ్రామానికి చెందిన ప్రజలు తమ ఇండ్ల స్థలాలను ఊరి సర్పంచి భయభ్రాంతులకు గురిచేసి 10 మంది ఇళ్ళ స్థలాలను గుంజుకున్నారని, తమ ఇళ్ల స్థలాలను తమకు ఇప్పించాలని జనగామ డిపిఓ కు ఆర్జీ ద్వారా కోరారు. షాపల్లి గ్రామం, జఫర్గడ్ మండలానికి చెందిన అమరేందర్ రెడ్డి తమ భూమి పై విచారణ చేసి తమకు వచ్చే భాగాన్ని ఇప్పించి తమ పేరును నమోదు చేయవలసిందిగా ఎంఆర్ఓ జఫర్గడ్ కి వినతిపత్రం సమర్పించనైనది.చిన్న రామంచర్ల గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన అందె మల్లేశం అక్రమ పట్టా భూమి రద్దు కొరకు బచ్చన్నపే తహసిల్దార్ కు దరఖాస్తును సమర్పించినారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ అనిల్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ యస్కె. ఇస్మాయిల్, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ వినోద్ కుమార్, కలెక్టరేట్ ఎఓ రవిందర్, డిపిఓ రంగాచారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

## నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మీటరు కొట్టి 0 విద్యుత్తు బిల్లు అందజేసిన ఎమ్మెల్యే

మహబూబాబాద్ టౌన్ ,మార్చి04, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు (0) బిల్ పథకాన్ని ప్రారంభించారు. మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ స్థానికంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల్లో 4 వది గృహజ్యోతి పథకం. గృహ జ్యోతి ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరగటం చాలా సంతోషమని. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ పార్టీకి అందరూ చేయూతగా ఉండాలిని. ఇప్పటికే 30వెల ఉద్యోగాల భర్తీకి చర్యలు కూడా సమాయత్తం అవుతుంది. లీకేజీ, ప్యాకేజి పేరుతో గత ప్రభుత్వం కాలయాపన చేసి నిరుద్యోగ తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్ళు మోసం చేసిందిని. రాబోవు రోజాల్లో మిగిలిన 17,0000 ఉద్యోగాలు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందిని. మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా గిరిజన, హరిజన కుటుంబాలకు ఈ గృహ జ్యోతి కార్యక్రమం ఒక గొప్ప అవకాశమని వారి ఆర్థిక స్థితికి అండగా నిలుస్తున్న తరుణంలో ప్రభుత్వానికి జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉచిత విద్యుత్తు సరఫరా నేపథ్యంలో ప్రజలు అందరు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాపాలన లో దరఖాస్తు పెట్టుకున్న 32,727 లబ్ధిదారులు ఈ పథకం అందితొందిని. ఈ పక్రియ నిరంతరం కొనసాగే ప్రక్రియని. నిజమైన అర్హులైన లబ్ధిదారులు ఇప్పటికే దరఖాస్తు చేసుకొని వారి స్థానిక మండల కార్యలయంలో, మున్సిపాలిటీ పరిధిలో వారు కూడా మున్సిపల్ కార్యాలయంలో అప్లికేషన్ మళ్ళీ




పెట్టుకోవాలి. గృహజ్యోతి పథకంలో ఇంట్లో కిరాయి ఉండే వాళ్ళు కూడా అర్హులే. దోచుపోవడమే ఒక పనిగా 10ఏళ్ళు అధికారం లో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారుని. ఉచిత విద్యుత్తు పట్ల ప్రజలు అవసరం ఉంటేనే తప్ప విద్యుత్తుని దుర్వినియోగం చేయకూడదుని. మిగులు బడ్జెట్ గా ఏర్పాటైన రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల ఊబిలో ఉంచారని. మన ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి అన్ని శాఖలను ప్రక్షాళన చేస్తూ నిర్మణాత్మక తెలంగాణ లక్ష్యంగా ముందుగు వెళ్తుంది. మనకున్న వనరులని ఉపయోగిస్తూ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందిని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో..సంక్షేమంతో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తారు

### ఇనుగుర్తి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి



ఇనుగుర్తి మార్చ్ 4 మేజర్ న్యూస్ ( సూర్య): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో సంక్షేమతో పాటు.. ప్రజలు అభివృద్ధి చెంది సుఖసంతోషాలతో జీవిస్తారని ఇనుగుర్తి గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి . సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గృహ జ్యోతి పథకం కింద ప్రవేశపెట్టిన 200 యూనిట్లు ఉచిత విద్యుత్ తో పాటు..మహాలక్ష్మి పథకం కింద ప్రవేశపెట్టిన రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను అందిస్తు ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల హామీ అమల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో రోజే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచి ప్రజాసంక్షేమం పట్ల చిత్తశుద్ధిని చాటుకుంటున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

## మొగుళ్ళపల్లి ప్రెస్ క్లబ్‌లో వేముల మహేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

### జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎస్ఐ మాధవ్ గౌడ్..మాజీ సర్పంచ్ ధర్మారావు



మొగుళ్ళపల్లి మార్చి 4 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సూర్య రిపోర్టర్, వేముల మహేందర్ గౌడ్ జన్మదిన వేడుకలను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్ నేత్రుత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్, మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మారావులు కేక్ ను కట్ చేసి వేముల మహేందర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. సీనియర్ జర్నలిస్టుగా ప్రభుత్వానికి..ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ..ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే మహేందర్ గౌడ్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని..మరింత ఉన్నతమైన స్థానంలో నిలవాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నిమ్మల భద్రయ్య, జర్నలిస్టులు సంతోష్, హరీష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండి రఘుపతి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు వేముల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయుల శిల్ప సంపదను భావితరాలకు అందించాలి

### ఆలయ అభివృద్ధికి యువత ముందుకు రావాలి

### గణపురం ఎస్ఐ మచ్చా సాంబమూర్తి

### ఘనంగా శివ కళ్యాణ మహోత్సవ గోడపత్రికల ఆవిష్కరణ



గణపురం మార్చి 03 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాలని ఆలయ అభివృద్ధికి యువత ముందుకు రావాలని గణపురం ఎస్ఐ మచ్చా సాంబమూర్తి అన్నారు. ఈనెల ఎనిమిదవ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవ గోడపత్రికలను ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న కోటగుళ్లు పరిరక్షణ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆలయ అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున గౌడ్ అర్చకులు గంగాధర్ తో పాటు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తొర్రూర్ దుబ్బ తండాలో చీరల పంపిణీ



తొర్రూర్ మార్చి 4 మేజర్ న్యూస్( సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండ లో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్రెడ్డి రాజస్థాన్ సారం ఝాన్సీ రాజేందర్రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆధ్వర్యంలో హడపర్చు కానుకగా చీరల పంపిణీ చేయడం జరిగినది. కార్యక్రమంలో తొర్రూర్ మాజీ సర్పంచ్. పెదగావి. సోమయ్య తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ. రాజశేఖర్, మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళకు రూ. 40 వేలతో వంట పాత్రల బహూకరణ



గణపురం మార్చి03 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు భూపాలపల్లికి చెందిన సింగరేణి ఉద్యోగి తిప్పర్తి లత, భాస్కర్ రెడ్డి దంపతులు రూ.40 వేల తో వంట పాత్రలను బహూకరించారు. ఈ సందర్భంగా లత భాస్కర్ రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అర్చకులు గంగాధర్ వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి వంట పాత్రలు బహూకరించిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఘనంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు



పర్వతగిరి ( మార్చి 4) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు జన్మదిన వేడుకలు ఘనంగా పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పండ్ల పంపిణీ నిర్వహించారు మండల ముఖ్య నాయకులు టౌన్ అధ్యక్షులు రామచందర్ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర సరోజన ఎంపీటీసీ సోమవారం మహిళా అధ్యక్షురాలు సువార్త యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ సొసైటీ డైరెక్టర్లు గంగాధర్ రావు వ్యాఖ్య నాయక్ చీదురు కిష్టయ్య వీరితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు కాంగ్రెస్ పార్టీ అభిమాన నాయకులు మండల ముఖ్యనాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం.కోట కనకయ్య



కేసముద్రం, మార్చి 4, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, తా ళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ధర్మారం తండ, సర్వాపురం ,రాజీవ్ నగర్ కాలనీలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సోమవారం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. కోట కనకయ్య ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం.కోట కనకయ్య ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు,తొలి మెట్టు, మధ్యాహ్న భోజన తదితర రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం.కోట కనకయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలలోని ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలని కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీ నేరేళ్ల పద్మ తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నడిబొడ్డున

# వీరనారి ఐలమ్మ విగ్రహం..!

**త్వరలోనే ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన**

**ఇచ్చిన మాటకు కట్టుబడి చొరవ తీసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**ఐలమ్మ చౌక్ లో సిఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన రజక సంఘం నాయకులు**



పాలకుర్తి, మార్చి 04 (మేజర్ న్యూస్ సూర్య ): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ పై త్వరలోనే ఏర్పాటు చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుందని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్ అన్నారు. సోమవారం పాలకుర్తిలోని చాకలి ఐలమ్మ చౌక్ వద్ద ఉన్న ఆమె విగ్రహం దగ్గర సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, శ్వేత సంపత్ లతో కలిసి రజక సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మదార్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, పోరాడిన వీరనారి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేస్తామని తెలిపినా రేవంత్ రెడ్డికి ఇచ్చిన మాటకు కట్టుబడి విగ్రహం ఏర్పాటుకు చొరవ తీసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మరియు మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షులు జలగం కుమార్,రజక సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య,జిల్లా నాయకులు లొంక ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు గుమ్మడి రాజు పాపయ్య,చిట్యాల ఎల్లయ్య, జ్యోతి కొమురయ్య, చిలూరి సోమరాజు, చేలూరి అంజయ్య,చిట్యాల సాంబరాజు,గుమ్మడి రాజు కొమురయ్య,మచ్చ సోమయ్య, గుడికందుల రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వేసవిలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలి

### మిషన్ భగీరథ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస రావు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో వేసవిలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస రావు అన్నారు. సోమవారం మండలంలోని ఖాదర్ పేట గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్ల ప్రతిరోజు సక్రమంగా సరఫరా అవుతున్నాయా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి ప్రారంభమైందని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లోని స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. తాగునీటి సరఫరా విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యం చేసినట్లయితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ వరంగల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణారెడ్డి, మిషన్ భగీరథ నర్సంపేట ఇంట్రా ఇన్చార్జి డిఇ, చెన్నారావుపేట ఏఈ వాగావత్ మంగిలాల్, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ సతీష్, పంచాయతీ కార్యదర్శి వీరన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి04, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ప్రజల నుండి స్వీకరించిన గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తొర్రూరు మండలం హచ్చు తండ గ్రామస్తులు గ్రామ శివారులో డంపింగ్ యార్డ్ లో చెత్త వేయడం వలన ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అక్కడి డంపింగ్ యార్డు ను తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కాపాడాలని కోరారు. గార్ల మండలం ఇందిరా నగర్ కు చెందిన ఆకారపు శోభ తను దీర్ఘకాలిక వ్యాదితో భాదపడుతున్నానని కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని బ్రతుకు దెరువుకు ఏదైనా ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు.





మహబూబాబాద్ మండలం ఆమన్ గల్ గ్రామం బలరాం తండా కు చెందిన దారావత్ బాలు తన పూర్వీకుల నుండి సంక్రమిచిన భూమిని సాగుచేసు కుంటూ జీవనం సాగిస్తున్నానని రెవెన్యు రికార్డులలో తమ పేరుపై పట్టా ఉందని ధరణి పోర్టల్ వచ్చినప్పటి నుండి ఈ రోజు వరకు తమ సమస్య పరిష్కారం కాలేదని తన సమస్య పరిష్కరించి తన భూమి కి సంబంధించిన పట్టా పుస్తకము ఇప్పించగలరని కోరారు. పట్టణంలోని గుల్లకుంట కాలనీకి చెందిన గార్లపాటి యమున తను డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కొరకు 2020 సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్నానని కానీ రాలేదని ఇప్పుడు సాంక్షన్ చేసేటువంటి లబ్దిదారులలో తనకు ఇళ్లు ను కేటాయించాలని కోరారు.నాడు నిర్వహించిన గ్రీవెన్స్ లో (169) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికై ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జెడ్పీ సీఈఓ రమాదేవి, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ఎమ్మార్పీఎస్ సమావేశ సభని విజయవంతం చేయాలి

### మండల అధ్యక్షుడు చిరంజీవి మాదిగ



కాటారం, మార్చ్ 04, మేజర్ సూర్య న్యూస్: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సమావేశం గోదావరిఖని పట్టణంలో ఈనెల 8వ తేదీనా నిర్వహించినట్లు కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని చిరంజీవి మాదిగ తెలిపారు. మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గానికై మంద కృష్ణ మాదిగ దిశా నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. కాటారం మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆత్మకూరి స్వామి యాదవ్‌కు జాతీయ సేవా రత్న అవార్డు ప్రధానం



కాటారం, మార్చ్ 04, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామరకుంట గ్రామానికి చెందిన ఆత్మకూరి స్వామి యాదవ్ కు ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సేవరత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ మేరకు అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతం, ఐలయ్య, విజయగిరి సమ్మయ్య చేతుల మీదుగా శాలువ సన్మానం, అవార్డు పత్రాన్ని, షీల్ ను అందుకోవడం జరిగింది. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బహుజన రైట్స్ ఏడవ కాన్ఫరెన్స్ సందర్భంగా సేవా రత్న నేషనల్ అవార్డును అందించారు. ఈ సందర్భంగా ఆత్మకూరి స్వామి యాదవ్ మాట్లాడుతూ ఈ అవార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ సహకరిస్తే భవిష్యత్తులో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సేవలను అందిస్తామన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ

మహబూబాబాద్ టౌన్ ,మార్చి04, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ పట్టణంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గత నెల ఫిబ్రవరి 9 ,10 న 10 వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు ఆ టాలెంట్ టెస్ట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం పట్టణ కేంద్రంలో గాదెరుక్మరెడ్డి పాఠశాలలో అభినందన సభలో గుగులోత్ సూర్య ప్రకాష్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ హాజరై ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ వారు నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ చాలా అభినందనీయమని, ఇది విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో ప్రతిభ కనబరచడమే కాకుండా, పబ్లిక్ పరీక్షల్లో సైతం ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అగ్రభాగంలో నిలపాలని అన్నారు. విద్యార్థుల్లో భయం పోగొట్టేందుకు, పబ్లిక్ పరీక్షలు కంటే ముందు నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ద్వారా అవగాహన కలుగుతుందని, తద్వారా పబ్లిక్ పరీక్షల్లో భయం పోయి సులువుగా రాయొచ్చు అని అన్నారు. దాంతోపాటు విద్యార్థులు మహనీయుల చరిత్ర బాగా అధ్యయనం చేయాలని బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మేధావులను, సావిత్రి బాయి పులే లాంటి మేధావుల ను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి,పేరెంట్స్ కమిటీ (కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు)




శంతన్ రామరాజు, పాఠశాల డైరెక్టర్ రీనా, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కేలోత్ సాయి కుమార్, జిల్లా కన్వీనర్ పట్ల మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గందసిరి జ్యోతి బాస్, బానోత్ సింహాద్రి,పట్టణ నాయకులు గుండ్ల రాకేష్, వినయ్, చరణ్ వివిధ పాఠశాలలా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 04, మేజర్ న్యూస్: ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదు లపై నిర్లక్ష్యం వహించరాదని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డిలు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి వివిధ సమ్యల పరిష్కారం కోసం 207 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల కన్వీనర్, చెన్నారావుపేట వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి సోమవారం పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన మంద లచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసి కుమార స్వామి, అడప అశోక్, బండి చంద్రమౌళి, సుంకరి సన్ని, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన మంగిలాల్



భూపాలపల్లి టౌన్ మార్చి 04 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి ఆర్డిఓ గా మంగిలాల్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. లోక్ సభ ఎన్నికల బదిలీల్లో భాగంగా భద్రాచలంలో పని చేస్తున్న ఆయన ఇటీవల భూపాలపల్లి జిల్లా ఆర్డీవో గా నియమితులయ్యారు. విధుల్లో చేరిన అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### హాజరైన ఐ.సి.డి.ఎస్. సి. డి. పి. ఓ. వి.హేమలత



ఏటూరునాగారం మార్చి 4మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో సోమవారం రోజున మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సి. డి.పి. ఓ. వి.హేమలత పాల్గొని మహిళలకు సంబంధించినటువంటి చట్టాలు, హక్కుల గురించి వివరించారు. అదేవిధంగా పెట్టుబడి వేగవంతం చేస్తుందని, ప్రభుత్వం కల్పించినటువంటి 108, 102,181వంటి సేవలను వినియోగించుకో వాలని, గుత్తి కో యల గుంపుల స్త్రీలు కచ్చితంగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ చేయించుకోవాలని, ఇంటి వద్ద ప్రసవాలు చాలా ప్రమాదకరమని, లోపం ఉన్నటువంటి బాలామృతం ఇవ్వడం జరుగుతుందని సి.డి.పి. ఓ. హేమలత అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వి.శ్రీవిద్య, టీచర్లు జి గంగమ్మ, శారద, రజిత, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐను కలిసిన జిఎంపిఎస్ నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ ను గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జిఎంపిఎస్) నాయకులు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, మండల కార్యదర్శి జక్క రవి, మండల ఉపాధ్యక్షులు కుండె కుమారస్వామి, మండల సహాయ కార్యదర్శి జక్క వెంకన్న, మండల నాయకులు తొగరు కుమార్, బట్టమేకల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



భూపాలపల్లి, టౌన్ మార్చి మార్చి 04 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలు చేసిన దరఖాస్తులు పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాల్లో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి పిర్యాదుల దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి 52 సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. హైదరాబాద్ లోని ప్రజా భవన్ నుండి సిఫార్సు చేసిన ప్రజా సమస్యలకు వెనువెంటనే పరిష్కరించి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన గిరిజన యువకుడు

### సన్మానించిన మాజీ సర్పంచ్ బాదావత్ రజిత వీరన్న నాయక్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని కాల్ నాయక్ తండా గ్రామానికి చెందిన బాదావత్ రవిలాల్ అనే గిరిజన యువకుడు ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాడు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన జూనియర్ లెక్చరర్, పిజిటి, టిజిటి ఫలితాలలో మూడింటిలోనూ అర్హత సాధించాడు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ బాదావత్ రజిత వీరన్న నాయక్ సోమవారం బాదావత్ రవిలాల్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.కష్టపడి చదివి పేదరికాన్ని లెక్కచేయకుండా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, యాకూబ్, బెన్ని, కిషన్, రేక్య, బిక్కు, విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ పెద్ద వంగరకు అవార్డుల పంట

పెద్ద వంగర మార్చి 4మేజర్ న్యూస్ సూర్య: సమర్థ సేవా సమన్వయ ప్రాంతీయ సమ్మేళనం మార్చి మూడున నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జూన్ పరిధిలో గల క్లబ్బులు పాల్గొని వివిధ కార్యక్రమాల్లో పోటీ తత్వాన్ని పెంపొందించే విధంగా కాంపిటీషన్లో అవార్డుల తో పెద్ద వంగరం ముందంజల 1) బెస్ట్ ప్రెసిడెంట్ ఇన్నోవేటివ్ అవార్డు ఎదునూరు శ్రీనివాస్ గా పెద్దవంగర లైన్స్ క్లబ్ కు రావడం జరిగింది 2) మెంబర్షిప్ గ్రోత్ కొరకు అవార్డు జరగడం 3) క్యాన్సర్ అవేర్నెస్ క్యాంపు అవగాహన సదస్సుకు 4) బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్లో ప్రత్యేక ప్రోత్సాహక బహుమతి పెద్ద వంగర లయన్స్ క్లబ్బు నువ్వు స్థాపించిన ఏదునూరు శ్రీనివాస్ హార్నిశలు కృషి చేస్తూ పలు రకాలుగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాల పట్ల యువకులకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ రైతులను ఉత్తమ రైతులుగా సన్మానం చేసినందుకు అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అదేవిధంగా విద్యార్థులలో చైతన్యంపుతులకు వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహించినందుకు పెద్దవంగర ప్రధాన కార్యదర్శి కోశాధికారి క్లబ్ మెంబర్ల సహకారంతో ప్రతి కార్యక్రమం విజయవంతమైన అందుకు జడ్జిమెంట్ కమిటీ వారు పరిశీలించి ఈ అవార్డును ఇవ్వడం జరిగింది ఈ అవార్డు ఇవ్వడం వల్ల పెద్ద వంగర లైన్స్ క్లబ్ కు మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు.



## నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించండి

### ఎమ్మెల్సీ,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బలమూర్‌ని కోరిన చరణ్ గౌడ్

### హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లోఎన్ ఎస్‌యుఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పాల్గొన్న చరణ్ గౌడ్

కేసముద్రం, మార్చి 4, మేజర్ న్యూస్ (సూర్య): నామినేటెడ్ పదవులలో తనకు అవకాశం కల్పించాలని కోరుతూ ఎన్ ఎస్ యు ఐ మహబూబా బాద్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల చరణ్ గౌడ్ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన పెరుమాండ్ల చరణ్ గౌడ్ సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన ఎన్ ఎస్ యు ఐ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమనికి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి సభ్యులు బలమూర్ వెంకట్ హాజరు కాగా ఈ సందర్భంగా చరణ్ గౌడ్ ఆయనతో రాష్ట్రంలో త్వరలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పోస్ట్ లలో ఎన్ ఎస్ యు ఐ నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.మహబూబా బాద్ జిల్లా లో ఉన్న వివిధ నామినేటెడ్ పోస్టులో ముందుగా తనకి ప్రాధాన్యత ఇవ్వాలని చరణ్ గౌడ్ ఎమ్మెల్సీ బలమూర్ వెంకట్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ అభిజిత్ యాదవ్,స్టేట్ జనరల్ సెక్రెటరీ శ్రీకర్,సిటీ వైస్ ప్రెసిడెంట్ శివరామ కృష్ణా,హనంకొండ జిల్లా జనరల్ సెక్రెటరీ సాయి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



చిట్యాల, మార్చి4 మేజర్ న్యూస్: నూతనంగా తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ మోహియొద్దీన్ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, గుమ్మడి సత్యనారాయణ, నందరాజు, బొట్ల రవి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, నాయకులు గడ్డం కొమురయ్య, కాసం రాజిరెడ్డి, లావుడ్య సంతోష్ , దొంతు రాంరెడ్డి, హట్కర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులుకష్టంగా కాకుండా ఇష్టంగావిద్యను
# అభ్యసించడానికి డిజిటల్ విద్యాబోధన



## ఎమ్మెల్యే మురళి నాయక్

నెల్లికుదురు మార్చి 4 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు చిన్నతనంలోనే విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా అభ్యసించడానికిడిజిటల్ తరగతులు దోహదపడతాయని మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలోమండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులునరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా డిజిటల్ విద్యా తరగతిగదిని,మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూపాఠశాలకు విద్యార్థులు రాక పాఠశాల మూతపడే స్థితికి వచ్చినప్పటికీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతోప్రిన్సిపాల్ నరేంద్రకుమార్ ప్రత్యేకశ్రద్ధతో మండలంలోని అనేకమంది దాతల సహాయంతో సుమారుగా నాలుగులక్షల వ్యయంతో డిజిటల్ విద్యా తరగతులను ఏర్పాటు చేసారని అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో లేనటువంటి విధంగాఅత్యంత ఆధునికంగా డిజిటల్ తరగతులను రూపుదిద్దారని అన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ మాధవి,వైస్ ఎంపీపీ వెంకటేష్,బ్లాక్ కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షులు,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎదల్ల యాదవరెడ్డి, ఎంపీటీసీపెరమాండ్ల గుట్టయ్య,ఎంపీడీవో బాలరాజు,ఎంపీ ఓ పార్థసారధి,ఎస్ఎంసి చైర్మన్ జెల్లక సుధాకర్,కాంప్లెక్స్ హెచ్ఎంలుస్వప్న, రాం దాస్ ,యుటిఎఫ్ అధ్యక్షులు జంపయ్య,పిఆర్టియు అధ్యక్షులు యుగంధర్ రెడ్డి,



ఉపాధ్యాయులు జాన్ పాడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులునాయిని సత్యపాల్ రెడ్డి,బాలాజీ నాయక్,కాసం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మనెంధర్,అధికార ప్రతినిధిమట్ట వెంకటరెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుజెల్ల యాకన్న,మండల నాయకులుపట్నం శెట్టి నాగరాజు,జిలకర యాలాద్రి,జిల్లక వీరయ్య,గంజి గోవర్ధన్,తోట యాకన్న,తదితరులు పాల్గొన్నారు.

# 10:20 దాటిన బడి తాళం తియ్యని పంతులమ్మ

### నేను మహిళా ఉపాధ్యాయరాలుని నాకు సమయంతో పని ఏంటి
### మీరు ప్రశ్నిస్తే మా హస్తాలు మాకు ఉన్నాయి అంటూ సాకులు చెప్తున్నా ఉపాధ్యాయురాలు




బయ్యారం మార్చి 4 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని రామచంద్రం పురం పరిధిలోని పెంకుతండా ప్రాథమిక పాఠశాలలో మహిళ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు సమయపాలన పాటించకుండా చాలా ఆలస్యంగా పాఠశాల విధులకు హాజరవుతున్నరని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదే విషయం తెలుసుకున్న స్థానిక జర్నలిస్టులు సదరు మహిళ ఉపాధ్యాయులు పాఠశాలకు క్రమం తప్పకుండా వస్తున్నారా లేదా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే విషయంపై పాఠశాలకు వెళ్లిన జర్నలిస్టులకు తాళం వేసిన పాఠశాల ప్రత్యక్షమైంది. ఈ విషయంపై పాఠశాల బయట ఆటలాడుతున్న విద్యార్థినిని విషయం అడగగా మా స్కూలుకి ఈరోజు ఎవరూ రాలేదు సెలవేమో అనుకొని మేము ఆడుకుంటున్నామని రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిని చెప్పుకొచ్చింది. ఇదే అంశంపై అక్కడ ఏం జరుగుతుందో అని జర్నలిస్టు పరిశీలించగా సుమారు 10 గంటల 20 నిమిషాలకు ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు పాఠశాలకు చేరుకున్నారు. ఈ అంశంపై సదరు మహిళ ఉపాధ్యాయురాలుని మేడం మీరు పాఠశాలకు ఇంత ఆలస్యంగా వచ్చారు ఏంటని విషయం అడగ్గా అవును ఆలస్యమైంది అయితే ఏంటి అని నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ పాఠశాల ఆవరణలోకి వెళ్లిపోయారు. అనంతరం పాఠశాల తరగతి గదుల తలుపులను తీస్తున్న సందర్భంలో ఫోటోలు తీస్తున్న జర్నలిస్టులపై స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరు విలేకరులేనా..! కొంత ఆలస్యం అయితే మీకేమి ఇబ్బంది..? మీరు ఏమైనా అధికారుల..? ఎందుకు అడుగుతున్నారని వారి స్టైల్ లో తిట్ల దండకం అందుకున్నారు. మేము కూడా మీ ఫోటోలు వీడియోలు తీసి కంప్లైంట్ చేస్తాం తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

ఇదే అంశంపై స్థానికంగా ఉన్న తల్లిదండ్రులను మరియు ప్రజలను ఈ విషయంపై అడగగా,మేము ఉదయం లేచిన వెంటనే మా వృత్తిరీత్యా పంట పొలాలకు వెళ్తాము కాబట్టి పాఠశాలలో ఏం జరుగుతుందో ఏమో తెలియదు కానీ వాస్తవంగా ఆ మహిళ ఉపాధ్యాయులు సమయపాలన పాటించట్లేదని మా పిల్లల ద్వారా తెలిసిందని కొంతమంది తల్లిదండ్రులు బాధని వెళ్లబుచ్చారు. ఇదే అంశంపై టీచర్ ని మేము ఈ విషయాలు గురించి అడిగితే మా పిల్లల్ని ఏమైనా ఇబ్బందులకు గురి చేస్తారా ఏమో అని తెలిసి తెలియనట్లు ఉంటున్నామని స్థానిక ప్రజలు అన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి సదరు మహిళ ఉపాధ్యాయురాలి తీరుని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# పరకాలలో బీఆర్ఎస్ ఖాళీ

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
### రేవూరి ప్రకాశ్రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, జడ్పీటీసీ లు కాంగ్రెస్ లో చేరిక



పరకాల, మార్చి 04, సూర్య న్యూస్: సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న ఫలాలను చూసి బీఆర్ఎస్ పార్టీ కి చెందిన వారంతా ఒక్కొక్కరుగా హస్తం గూటికి చేరుతున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ తో పాటు ఏడుగురు కౌన్సిలర్లు , నడికూడ జడ్పిటీసీ కొడెపాక స్వర్ణలత కరుణాకర్, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ గోల్కొండ ఉమ సదానందంతో పాటు మాజీ సర్పం చ్‌లు, బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు కాంగ్రెస్ రాష్ట్ర బాధ్యులు దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ప్రజా పాలన విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు సౌకర్యాలు ఏర్పాటు చేయండి




పరకాల, మార్చి 04, సూర్య న్యూస్ : రంజాన్ పండుగ కు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పరకాల మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ముఫీనా ఫాతిమా హమీద్, షబ్బీర్ అలీలు సోమవారం పరకాల మున్సిపల్ కమిషనర్ నర్సింహకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉప వాస దీక్షలు చేసే ముస్లీం సోదరులకు ఇబ్బంది కలగకుండా మసీదులు, ఖబరస్థాన్ వద్ద శానిటేషన్ పనులు, లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. రంజాన్ పండుగ రోజు ఈద్గా వద్ద నమాజ్ చేయుటకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు.

### వేసవిలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా

# తాగునీటి సరఫరా జరగాలి

**రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మంచి నీటి సరఫరా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా**




హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 04, మేజర్ న్యూస్ : వేసవిలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని గ్రామ పంచాయతీలు, అవాసాల్లో తాగునీటి సరఫరా జరగాలని మంచి నీటి సరఫరా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డిపిఓ , మిషన్ భగీరథ, డిఆర్డిఓ , ఇతర శాఖల అధికారులతో తాగునీటి సరఫరా , మంచినీటి బావులు, చేతి పంపులు, ఇంట్రా నెట్వర్క్ మరమ్మతులు, నియోజకవర్గాలకు సంబంధిం చిన ప్రతిపాద నలు తదితర అంశాలపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సందీప్ కు మార్ సుల్తానియా మాట్లాడుతూ తాగునీటి పైప్ లైన్లు, మైనర్ లీకేజి, మోటర్ల మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు తగిన చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఈనెల 7 నుండి 15 వ తేది వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రతి రోజు తాగునీటి సమస్యల పరిష్కారం కోసం అధికారులు సమావేశం నిర్వహించాలని, గ్రామాల్లో అధికారుల పర్యవేక్షణ తప్పకుండా




ఉండాలన్నారు. తాగునీటి సరఫరా పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీటి సరఫరాకు సంబంధించి నీటి ట్యాంక్ లను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, డిఆర్డిఓ నాగ పద్మజ, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## పీఎం విశ్వకర్మకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్**



జనగాంఅర్బన్, మార్చి 0 4, మేజర్ న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరూ జిల్లాలోని కామన్ సర్వీస్ సెంటర్లలో పీఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలోని ఎల్బి ఛాంబర్ లో జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారు ఈ పథకానికి అర్హులని అన్నారు. ముందుగా ఆధార్ అప్డేట్ చేసుకోవాలని అన్నారు. తరువాతే ఆధార్, రేషన్ కార్డుతో ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలాల్లో బ్యానర్లు ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలతో ప్రజల్లో ఈ పథకంపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద లక్ష రూపాయల రుణాన్ని 18 నెలల వాయిదాలతో రూ.5 వడ్డీకి అందిస్తుందన్నారు. అలాగే 2 లక్షల రూపాయల రుణాన్ని 30 నెలల వాయిదాలతో రూ.5 వడ్డీకి అందిస్తుందని తెలిపారు. అలాగే దరఖాస్తుల స్క్రూటినీ పారదర్శకంగా నిర్వహించి అర్హులకు ఈ పథకం అందేలా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీఎం ఇండస్ట్రీస్ రమేష్, డిపిఓ రంగాచారి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముదురుతున్న ఘట్టమ ఆలయ వివాదం

**ఆలయం తమ పరిధిలోకి వస్తుందంటూ ముదిరాజ్ల ఆందోళన**

**జాకారం జీపీ వర్సెస్ నాయకపోడ్ పూజారులు**

**పలువురు మహిళలకు స్వల్ప గాయాలు**

**సర్దిచెప్పి పంపించిన పోలీసులు**



ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 4 (మేజర్ న్యూస్): గట్టమ్మ తల్లి ఆలయ వివాదం రోజురోజుకు ముదురుతోంది. గతంలో జాగ్ ఘట్టమ ఆలయం తమ గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తుంది అంటూ జాకారం గ్రామ పంచాయతీ ఆందోళన చేపట్టగా ఆదివాసి నాయకుడు తమ సంస్కృతి సంప్రదాయాలకు ఘట్టమ్మ దేవరలు ప్రతిరూపాలని తమ ఇరవైఅల్పులు కొలిచే హక్కు తమకే ఉంటుందని ఆందోళన చేపట్టారు. అయితే సోమవారం జాకారం గ్రామపంచాయతీకి నాయకపోడ్ పూజారుల మధ్య ఉన్న వివాదం కాస్తా ముదిరాజ్ లు సోమవారం జోక్యం చేసుకోవడంతో రెండు వర్గాల మధ్య చేపట్టిన ఆందోళన గొడవగా మారిపోయింది. ఆదివాసీ నాయకపోడ్ లు వారి కులదైవంగా భావించి నిత్యం పూజలు చేస్తూ ఉండగా గట్టమ్మ ఆలయం జాకారం గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తుందని ముదిరాజ్ లే అసలైన పూజారులంటూ ఆలయాన్ని స్వాధీనం చేసుకునేందుకు సోమవారం తరలివచ్చారు. దీంతో రెండు వర్గాల మధ్య తీవ్ర వాగ్వివాదం నెలకొంది. జాకారం గ్రామపంచాయతీ నుంచి వందమందికి పైగా గట్టమ్మ ఆలయం వద్దకు చేరుకోగానే విషయం తెలిసిన నాయకపోడ్ లు గట్టమ్మ ఆలయం వద్దకు వచ్చారు. ఆలయంలో గట్టమ్మ తల్లి విగ్రహం వద్దకు ముదిరాజ్ మహిళలు పూజారులం అంటూ నాయకపోడ్ మహిళలతో గొడవకు దిగారు. దీంతో తీవ్ర వాగ్వివాదం నెలకొంది. ఇరువర్గాల ప్రజలు కొట్టుకోవడంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ములుగు డీఎస్పీ రవీందర్, సీఐ రంజిత్ కుమార్ గట్టమ్మ ఆలయం వద్దకు చేరుకొని గొడవను ఆపివేశారు. ఇరువర్గాలను పిలిచి మీ వద్ద ఉన్న పత్రాలను చూపించాలని సూచించారు. జాకారం జీపీ నుంచి ముదిరాజ్ లు ఇటీవల తమకు హై కోర్టు నుంచి స్టే ఆర్డర్స్ ఉన్నాయని చెప్పగా నాయకపోడ్ కులస్థులు, పూజారులు సైతం తాము తాతల కాలం నుంచి మా ఇలవేల్పు గట్టమ్మకు పూజలు చేస్తున్నామని, మేడారం సమ్మక్క, సారలమ్మల జాతర సందర్భంగా



ఎదురుపిల్ల పండుగ, తిరుగువారం పండుగలు నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా ములుగు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గట్టమ్మ ఆలయాన్ని కావాలని ధనార్జనే ధ్యేయంగా బౌండరీలు మార్చివేశారని, కొంతమంది నాయకుల స్వార్థంతోనే గొడవ జరుగుతుందని నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, ఆలయ పూజారి కొత్త సదయ్య అన్నారు. ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో కలిపి మొత్తం 7 గట్టమ్మ (గట్టుదేవరలు) ఉంటాయని, తమ సంస్కృతీ, సాంప్రదాయాలపై జాకారం గ్రామస్థులు దాడి చేస్తున్నారని విమర్శించారు. ఎండోమెంట్ పరిధిలోకి తీసుకువచ్చి గట్టమ్మ ఆలయాన్ని పాత పద్ధతిలో ములుగు గ్రామపంచాయతీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అయితే పోలీసులు మాత్రం ఈ ఆలయం వివాదం తేలే వరకు గొడవలకు దిగొద్దని, ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని సీఐ రంజిత్ కుమార్ హెచ్చరించారు. కాగా, గాయపడ్డ వారిని ములుగు ఆస్పత్రికి తరలించారు. వినబద్ధంలో ఘటన వద్ద భారీగా పోలీసులను మోహరించారు.

# ప్రజాసేవకే జీవితం అంకితం



## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

కేసముద్రం, మార్చి 4, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాసేవకే తన జీవితం అంకితం అని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై తొలుత గ్రామం లోని గ్రామ దేవత శ్రీలక్ష్మి, భూలక్ష్మి, మహాలక్ష్మి, ముత్యాలమ్మ తల్లి,పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావే శంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..శాసన సభ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా నాకు 400 పై చిలకు మెజారిటీ అందించిన కోరుకొండపల్లి గ్రామ ప్రజలను పార్టీ కార్యకర్తలను మర్చిపోనని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలన్న,అభివృద్ధి జరగాలన్న అందరూ ఐకమత్యంగా ఉండాలని కోరారు.త్వరలోనే గ్రామ పెద్దలు అందరూ కలిసి అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ఇందిరమ్మ కమిటీలు వేసుకుని ముందుకు నడవాలని, గ్రామంలోని సమస్యలు దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మహబూబాద్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయ్యాయ ని,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పథకాలు ఏవైనా నిజమైన అర్హులకు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.కోరుకొండపల్లి గ్రామ ప్రజలు,నాయకు లు, కార్యకర్తలు నాకు ఏవిధంగా అయితే ఓట్లు వేసారో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి అదే తరహాలో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.దీంతోపాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ బలపరిచే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను గెలిపించా లని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు.

### మృతుల కుటుంబాలకు పరామర్శ...

కోరుకొండ పల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన నాగెల్లి రామ తార,సట్ల బిక్షం, అంబటి బిక్షపతి కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, మూల భూలోక్ రెడ్డి, శ్రీనివాస్ తో పాటు పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్లు పనుల ప్రారంభం

కేసముద్రం, మార్చి 4, మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని దన్నసరి గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న రెండు సీసీ రోడ్ల పనులను సోమవారం మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు ప్రారంభించారు టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, దన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల యాదగిరి, నర్సి రెడ్డీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్, ఫ్ఏ రమేష్, రాజ్ కుమార్, మోతిలాల్,చందు,తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన తూర్పాటి పాండు



తొర్రూర్ మార్చ్ 4. మేజర్ న్యూస్. (సూర్య): తొర్రూర్ పట్టణానికి చెందిన తూర్పాటి పాండు ఇటీవలే తొర్రూర్ డిఎస్పీగా వి.సురేశ్, బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం ఆల్ ఇండియా బేడ బుడగ జంగాల ప్రధాన కార్యదర్శి దళిత రత్న డాక్టర్ తూర్పాటి పాండు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా తూర్పాటి పాండు మాట్లాడుతూ గతంలో తొర్రూర్ పట్టణంలో ఎస్సైగా సీఐగా పదవి బాధ్యతలు చేపట్టి శాంతిభద్రతలు పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషించి నేడు ఇదే పట్టణానికి డి.ఎస్పీ.గా రావడం ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులు కావడం అభినందనీయమన్నారు. డిఎస్పీని సన్మానించిన వారిలో తూర్పాటి .పాండు వెంట కిన్నర. గురవయ్య ,తూర్పాటి .సాయి, ముఖేష్ తూర్పాటి. భిక్షం, గంధం. వెంకటేష్, కిన్నెర .ముఖేష్, తూర్పాటి దీపు తూర్పాటి అశోక్ ,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన 10వ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్



పరకాల, మార్చి 04, సూర్య న్యూస్: పరకాల మున్సిపల్ 10 వ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ సోమవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి , వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అస్ప రెంట్ దొమ్మటి సాంబయ్య , తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దిపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు పసుల లావణ్య రమేష్ తెలిపారు.

# దళిత క్రిస్టియన్స్‌కు వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలి

### వరంగల్ ట్రై సిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ చైర్మన్ రెవ డాక్టర్ డి. ఐసక్

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ : వరంగల్ పార్లమెంటు టికెట్ దళిత క్రిస్టియన్స్ కు కేటాయించాలని వరంగల్ ట్రైన్ సిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ చైర్మన్ రెవ డాక్టర్ డి ఐసక్ అన్నారు. సోమవారం హన్మకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐసక్ మాట్లాడుతూ ఎన్నో యేండ్ల నుంచి దళిత క్రిస్టియన్ సమాజానికి అందరికి అందుబాటులో ఉంటు కష్ట సుఖలాల్లో పలుపంచుకుంటు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం సేవ చేస్తున్న సేయింట్ పాల్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సునీత –అనంద్ కుమార్ కి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ పేదల డాక్టర్ గా వరంగల్ జిల్లాకు సూపరిచితులు.రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జిల్లా ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు నిరంతరం సేవ చేస్తున్న డాక్టర్,పెరుమాండ్ల రామకృష్ణ కి వీరిలో ఎవరికైన ఒకరికి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ టీపీసీసీ, ఏఐసీసీ పెద్దలను కోరుతున్నామన్నారు.అంతే కాకుండా గత అసెంబ్లీ




ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలల్లో దళిత క్రిస్టియన్స్ ఓట్లు ఎక్కువగా ఉండడం వల్లన ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10కాంగ్రెస్ పార్టీ స్థానాలను కైవసం చేసుకోగలిగము. దళిత క్రిస్టియన్ పై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలి అంటే న్యాయపరంగా చట్టసభల్లో ప్రశ్నిస్తూ మన హక్కుల కాపాడే క్రిస్టియన్ వర్గానికి సంబంధించిన కాంగ్రెస్ నాయకులకు మాత్రమే పార్టీ టికెట్ కేటాయించాలని కోరడం జరుగుతుంది.అందులో భాగంగా సునీత –అనంద్ కుమార్ కి లేదా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కి అయినా టికెట్ కేటాహించాలి అని డిమాండ్ చేశారు. క్రిస్టియన్ వర్గానికి వరంగల్ పార్టీ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాహిస్తే రాష్ట్రంలోనే అన్ని పార్లమెంట్లు నియోజకవర్గల కంటే మన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యంత భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది తీరుతామని వారూ ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిషప్ జాన్, మార్కొండేయ్, చైర్మన్ రెవ డాక్టర్ ఎం జోసెఫ్ ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల విద్య కోసం పాటు పడిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే

### మండల నోడల్ ఆఫీసర్ రామ్ దాస్

### పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు విద్యాభివృద్ధికి పాటుపడాలి



నెల్లికుదురు మార్చి 4 మేజర్ న్యూస్ (సూర్య): దేశంలో బాలికల విద్య కోసం పాటుపడిన గొప్ప మహనీయురాలుసావిత్రిబాయిపూలేఅని మండల నోడల్ అధికారిరాందాస్అన్నారు.సోమవారం మండలంలో నిఆలేరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోటి పి టి ఎఫ్ మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో మార్చి 10నసావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణమహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను టి పి టి ఎఫ్ మండల శాఖఆవిష్కరించారు.అనంతరం ఎమ్ఎన్ఓ తోకలిసిప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ శతాబ్దన్నరకాలానికి ముందేవిద్యను అందరికీ అందించడానికిఎన్నో అవరోధాలను అడ్డంకులను ఎదుర్కొన్నధీరవనితఅని అన్నారు.భారతదేశ మొట్టమొదటిమహిళా ఉపాధ్యాయురాలు,సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శమని అన్నారు.ఆనాటి సమాజంలో నెలకొని ఉన్న సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగాపోరాడారనిఅన్నారు.గొప్ప వాళ్ళ అధ్యాయాలు విగ్రహాలుఎప్పటికీ స్ఫూర్తినిస్తాయని పూలేవిగ్రహాన్ని ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు.మార్చి 10నవిగ్రహ ఆవిష్కరణ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోటి పి టి ఎఫ్ మండలఅధ్యక్షులుగుగులోతుబాలు,ఉదయ్,కిరణ్,నవీన్, గోవర్ధన్,రవి, బిక్షపతి,డి బిక్షపతి,స్రవంతి,అనిత, గోవర్ధన్,సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### ప్రతి మహిళ అబల కాదు స్త్రీ శక్తి అని నిరూపించాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి మార్చి 4 ( మేజర్ న్యూస్) సూర్య: ప్రతి మహిళ అన్ని రంగాల్లో రాణించి మగవారికి దీటుగా అన్ని సమస్యలపై పోరాడి మహిళ అబల గాదు ఓ శ్రీ శక్తి అని నిరూపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని రెడ్డి అన్నారు ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ఐకెపి భవనం ఆవరణలో మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డిఅందజేశారు అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్త్రీ శక్తి స్వరూపులని మహిళలకు భూదేవి అంత ఓర్పు ఆకాశమంత సహనం ఉంటుందన్నారు ప్రతి మహిళ తన వృత్తి ఉద్యోగరీత్యా అన్ని రంగాలలో మంచి నైపుణ్యాన్ని కనపరచి మగవారికి దీటుగా రాణించాలన్నారు ప్రతి మహిళల తన కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలని అలాగే తమ పిల్లలకు చిన్నప్పటినుండే మంచి అలవాట్లు నేర్పించి సమాజానికి మంచి గుర్తింపు తెచ్చే విధంగా ప్రతి మహిళ కృషి చేయాలని అన్నారు మహిళలు అండగా తాను ఎప్పుడు మీ వెంటే ఉంటానని మీకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్యలను పరిష్కరించేందుకు తానుఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు ఈ సందర్భంగా మండలంలోని 10 గ్రామాల మహిళా సంఘాలకు ఒక కోటి 59





లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు మహిళలు పొదుపుగా డబ్బులను వాడుతారని ఇల్లు చక్కబెడతారని కితాబులు ఇచ్చారు.

### గృహ జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాన్ల యశస్వి రెడ్డి సోమవారం మండలంలోని మైలారం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీల పథకాలను అమలుపరిచేందుకు సిద్ధంగా ఉందన్నారు రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి యొక్క అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తుందన్నారు రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ మహిళా సంఘాల నాయకురాలు ఐసిడిఎస్ సూపర్వైజర్లు అధికారులు ప్రజాప్రతినిధులు విద్యుత్ శాఖ అధికారులు ఎండి అన్వర్ పాషా శ్రీనివాస్ సునిల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి హామ్య నాయక్ మాచర్ల ప్రభాకర్ కృష్ణారెడ్డి గోవర్ధన్ రెడ్డి అయితే రామచందర్ బిల్లా రాధిక సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆదాయానికి తూట్లు..

### వైన్స్ షాపు యాజమానుల సిండికేట్ వ్యాపారం

### మాముళ్ళ మత్తులో ఎక్సైజ్ అధికారులు

### మద్యం అంత బెల్ట్ షాపులకు తరలింపు

### సీసా పై ఇరువై రూపాయలు అదనంగా వసూలు




ఇనుగుర్తి మార్చి 04 మేజర్ న్యూస్( సూర్య):ఇనుగుర్తిమండలంలోని వైన్స్ షాపు యాజమానులు కొత్త దందాకు తెరలేపారు.ప్రభుత్వం బెల్ట్ షాపులు లేకుండా చేయాలని ఆశయంతో ఉంటే ఎక్సైజ్ అధికారులు,వైన్స్ షాపు యాజమానులు దానికి విడ్డూరంగా వ్యవహరిస్తున్నారు.మద్యం అంత బెల్ట్ షాపులకు తరలించి మందు బాబులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.గతంలో మద్యం సీసాలపై స్టికర్,స్టాంపులు వేసి బెల్ట్ షాపులకు తరలించేది.ప్రభుత్వం బెల్ట్ షాపులను నియంత్రించాలనే సంకల్పంతో స్టికర్ దందాకు చరమ గీతం పాడింది.కాని వైన్స్ షాపు యాజమానులు ఎక్సైజ్ అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తూ మద్యం అంత బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు

### సీసాపై 20రూపాయలు అదనంగా వసూలు...

వైన్స్ షాపు నిర్వాహకుల అగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.అనే వివర్శలు వ్యక్తమవుతున్నాయి.బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి ఒక సీసాపై 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.వైన్స్ లో లైట్ బీరు దొరకాలంటే పెద్ద అదృష్టంగా భావిస్తున్నారు

### మద్యం అంత బెల్ట్ షాపులకు...

వైన్స్ షాపు యాజమానులు మందు ప్రియులకు కావలసిన మద్యం ఇవ్వకుండా బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు.బెల్ట్ షాపులకు మందు అమ్మడానికి వెనుక గదిలో కౌంటర్ ఏర్పాటు చేసి తతంగం అంత నడిపిస్తున్నారు.దీంతో షాపులోని సిబ్బంది పై కస్టమర్లు గొడవలకు దిగిన పరిస్థితులు కూడా ఉన్నాయి

### బెల్ట్ షాపులపై రైడర్స్ ఎక్సైజ్ అధికారులా..

### వైన్స్ షాపు నిర్వాహకుల..?

బెల్ట్ షాపులపై రైడింగ్,దాడులు ఎక్సైజ్ అధికారులు, పోలిసులు మాత్రమే నిర్వహిస్తారు.కాని దానికి విడ్డూరంగా వైన్స్ షాపు యాజమానులు ప్రత్యేక ప్రైవేటు టిం గా ఎర్పాటు చేసి బెల్ట్ షాపులపై దాడులు నిర్వహిస్తున్నారు.వేరే మండలం నుంచి మద్యం తెచ్చిన,అమ్మిన బెల్ట్ షాపుల నుంచి ప్రైవేటు టీం వైన్స్ షాపు కు మద్యం తరలిస్తున్నారు.ఎక్కువ మాట్లాడితే అదే ఎక్సైజ్ అధికారులతో కేసులు నమోదు చేస్తాం అంటూ బెల్ట్ షాపు నిర్వాహకులను బెదిరిస్తున్నారు.ఈ తతగం అంత ఎక్సైజ్ అధికారులకు తెలుసా,తెలువనట్లు నటిస్తున్నారో అర్థం కాని పరిస్థితి.ఇప్పటికైన సంబందిత అధికారులు, మద్యం షాపు యాజమానులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూద్దాం

### వైన్స్ షాపు యాజమానిపై చర్యలు

### తీసుకుంటాం..బిక్షపతి.గూడురు ఎక్సైజ్ సిఐ

బెల్ట్ షాపులను దాదాపుగా బంద్ చేయించాం.బెల్ట్ షాపు నడపడానికి ఎలాంటి అనుమతులు లేవు.సీసా పై 20రూపాయలు అదనంగా వసూలు చేయడం నేరమే.ప్రైవేటు వ్యక్తులతో బెల్ట్ షాపులపై దాడి చేసే అధికారం వైన్స్ షాపు నిర్వాహకులకు లేదు.వైన్స్ షాపు నిర్వాహకులు బెల్ట్ షాపుకు మద్యం తరలిస్తూ,మందు బాబులకు ఇబ్బందులకు గురి చేస్తే దర్యాప్తు చేసి తప్పకుండా చర్యలు తీసుకుంటాం